
ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి, నియోజక వర్గ ఇన్‌చార్జి దద్దాలకు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్, నాయకులు


ఒంగోలులో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దద్దాల, నాయకులు

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

- పోటెత్తిన నియోజక వర్గ వైఎస్సార్ సీపీ నాయకులు

కనిగిరి రూరల్ (హనుమంతునిపాడు): స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల నడుమ ఉత్సాహంగా సాగాయి. ముందుగా నూతన సంవత్సర 55 కేజీల భారీ కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. దద్దాల నారాయణ యాదవ్.. ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజక వర్గంలోని ఆరు మండలాల నుంచి జెడ్పీటీసీలు, మండల కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు నాయకులు భారీగా వచ్చారు. పుష్ప గుచ్ఛాలు అందజేశారు. శాలువాలతో చెవిరెడ్డి భాస్కరెడ్డిని, దద్దాల నారాయణ యాదవ్‌ను సన్మానించారు. యువకులు భారీగా తరలివచ్చారు.

పార్టీకి మంచి రోజులు: చెవిరెడ్డి

ఒంగోలు పార్లమెంట్ సమన్వయ కర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి త్వరలో మంచి రోజులు వస్తాయని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్య మంత్రి అవడం ఖాయమన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన పథకాలు.. జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. పార్టీ బలోపేతానికి కలసికట్టుగా పని చేయాలన్నారు. దద్దాల మాట్లాడుతూ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు సైనికుల్లా పని చేయాలన్నారు. కూటమి ప్రభుత్వంపై ఆరు నెలలకే ప్రజల్లో అసంతృప్తి ఏర్పడిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏఒక్క హామీ కూడా కూటమి ప్రభుత్వం అమలు చేయదన్నారు.

ఒంగోలు పార్ల మెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కనిగిరి జెడ్పీటీసీ సభ్యుడు మడత కస్తూరిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశరావు, వెలిగండ్ల జెడ్పీటీసీ గుంటక తిరుపతరెడ్డి, జిల్లా పీడీసీసీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ సరిత, సాల్మన్ రాజు, పామూరు మండలం ఎంపీపీ లక్ష్మి, హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ నియోజకవర్గ ఆరు మండలాల కన్వీనర్లు, హనుమంతునిపాడు యక్కంటి శ్రీనివాసులరెడ్డి, పీసీపల్లి బొర్రారెడ్డి, కటికల వెంకటరత్నం, కాకర్ల వెంకటేశ్వర్లు, పీసీ పల్లి జెడ్పీటీసీ లక్ష్మీకాంతమ్మ, కల్లూరు రామిరెడ్డి, ఓకే రెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతి రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, రాచపూడి మాణిక్యరావు, పామూరు జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, ఎస్సీ సెల్ గురుప్రసాదు, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, పులి శాంతి, తమ్మినేని సుజాత, గాండ్ల పర్తి ఆదినారాయణ రెడ్డి, పల్నాటి భాస్కరెడ్డి, మేకల బాలరాజు, దేవరాజు, ఎస్సీ సెల్ నేత కె.రత్నం, మహిళా నాయకులు నాగమణి, నాగూర్బి, భారతి, పలు విభాగాల నేతలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): మండల కేంద్రమైన సీఎస్ పురంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు 2025 నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీఎస్‌పురంలో మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జీసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతి రెడ్డి, కోవిలంపాడు ఎస్సీ కాలనీలో వైఎస్సార్ సీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బజాజ్ బుజ్జి, గౌను చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు కేక్‌నుకోసి పంచిపెట్టారు. దుగ్గిరెడ్డి పిచ్చిరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, పార్టీ టీయూసీ జిల్లా అధ్యక్షుడు మిరికాల గురవయ్య, మాజీ అధ్యక్షుడు మేకల బాలుయాదవ్, సర్పంచ్ బొట్లా చిరంజీవి, మిరియం వెంకటేశ్వర్లు, మన్నేపల్లి పెద్దన్న, కత్తులపల్లి రమణారెడ్డి, పి.జెన్ని, తిరుపతి రెడ్డి, సుభాని, యన్.రాజారత్నం, బి.ప్రభాకర్, ఆనందయ్య, మేకా రమేష్, బసవయ్య, పౌలు, వెంకయ్య, చిన్న, పలువురు నాయకులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, దద్దాల నారాయణ


ఒంగోలులో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి, జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ గాయం సావిత్రి


చెవిరెడ్డికి, దద్దాలకు శుభాకాంక్షలు తెలుపుతున్న హెచ్‌ఎంపాడు నాయకులు


శుభాకాంక్షలు తెలియజేస్తున్న గుడిపాటిపల్లి నాయకులు


సీఎస్‌పురం: నూతన సంవత్సర కేక్‌ను కోస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


పామూరులో యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మండల పార్టీ, యూటీఎఫ్ నాయకులు

పామూరు: నూతన సంవత్సర వేడుకలను మండల కేంద్రమైన పామూరుతోపాటు అన్ని గ్రామాల్లో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్‌ను కోసి పంచిపెట్టారు. అనంతరం పార్టీ పట్టణ అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షేక్ చాంద్‌బాషా, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, బూత్ కమిటీ మండల అధ్యక్షుడు గట్లా విజయబాస్కర్ రెడ్డి యూటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అదేవిధంగా పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సర్పంచ్ అల్లూరి రాగమ్మలు వారివారి కార్యాలయాల్లో కేక్ కోసి పంచిపెట్టారు. ఈసందర్భంగా వారికి పలువురికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ పోలినేని శ్రీను, తుమ్మా పిచ్చిరెడ్డి, పిరికిటి వెంకటనారాయణ, శ్రీరాం శ్రీను, గంధం భాస్కర్, గయాజ్, ఖాజావలి, సలీం, మాదిరెడ్డి వెంకటనారాయణరె డ్డి, తుపాకుల ఆంజనేయులు, యం.హరనాథరెడ్డి, వై.రామచంద్రారెడ్డి, సుబ్బరాజు, ఉదయ్, పేట తిరుపతిరెడ్డి, క్రిష్టారావు, కావిటి నాగేశ్వరరావు, నారాయణ, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు.

బూచేపల్లికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

హనుమంతునిపాడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మను ఎంపీపీ గాయం సావిత్రి బుధవారం ఒంగోలు కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పీసీపల్లి: మండల పరిధిలోని నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించారు. ఎంపీపీ జెఫన్యా, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, మండల కన్వీనర్ గోపవరపు బొరారెడ్డిని కలిసి పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా తహసీల్దార్ ఉషారాణి, ఎంపీడీవో ప్రభాకర్ శర్మ, ఎస్సై జి.కోటయ్యను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

హనుమంతునిపాడు: మండలంలోని క్రైస్తవులు బుధవారం నూతన సంవత్సరం వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆర్‌సీఎం చర్చి, తిమ్మారెడ్డిపల్లి బాప్టిస్టు చర్చితో సహా పలు చోట్ల నూతన సంవత్సర కేక్ కట్ చేశారు.

వాడవాడలా న్యూ ఇయర్ వేడుకలు


ఆదిమూలపు సురేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మర్రిపూడి నాయకులు


సింగరాయకొండ: సురేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు కనపర్తి శేషారెడ్డి

కొండపి: మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు దేవాలయాలు, ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక పూజలు ప్రార్థనలో పాల్గొన్నారు. కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు. అలాగే సింగరాయకొండలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి ఆదిమూలపుసురేష్‌ను వేలాదిగా పార్టీ నేతలు, కార్యకర్తలు కలిసి నూతన ఏడాది శుభాకాంక్షలు తెలిపారు.

పొన్నలూరు: కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని పలు దేవాలయాలు, చర్చిల్లో ప్రజలు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. అలాగే వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతి రెడ్డి, కాటా మాధవరావు, అనుమోలు ప్రసాద్, దావులూరి మాల్యాద్రి, గొల్లపూడి రవణయ్య, మెండా శ్రీరాములు, నవులూరి ప్రసాద్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మర్రిపూడి: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్, మాజీ పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్యను మర్రిపూడి నాయకులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బోద రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు మాకినేని సుధారాణి వెంకట్రావు, బోగసముద్రం విజయ భాస్కర్‌రెడ్డి, మాచేపల్లి నాగయ్య, వాకా సుబ్బారెడ్డి, మాచేపల్లి హనుమంతరావు, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, ఆనాల వెంకట్రావు, సిద్దయ్య, పిచ్చిరెడ్డి ఉన్నారు.

టంగుటూరు: స్థానిక పాకల రోడ్డులో ఉన్న న్యూ లైఫ్ పరిశుద్ధ ఆరాధన మందిరంలో న్యూలైఫ్ నూతన ప్రవేశ ఆరాధన బుధవారం ఘనంగా నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి విశ్వాసులు పాల్గొని రాత్రంతా దేవుని సన్నిధిలో గడిపారు. న్యూలైఫ్ హోలీ మినిస్ట్రీస్ అధినేత రెవరెండ్ డాక్టర్ సుదర్శన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో న్యూలైఫ్ హోలీ వర్షిప్ ఫౌండర్ ఎస్తేరు ప్రభుదాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. సిస్టర్ శుభవాణి, అమృత సుదర్శన్, సామ్యేలు పాల్గొన్నారు.


పొన్నలూరు: మాజీ మంత్రి సురేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పొన్నలూరు మండల నాయకులు


మాజీ మంత్రి సురేష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మిట్టపాలెం ఉప సర్పంచ్ మండవ మాలకొండయ్య


టంగుటూరులో ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు


కొండపి: జెండా చెట్టు సెంటర్లో కేక్ కట్ చేస్తున్న యువకులు


చుట్టుగుంట రోడ్డులో గుంతలమయంగా ఉన్న ఎర్రవాగు మార్గం


చిన్నపాటి వర్షానికే పారుతున్న ఉప్పవాగు, గుంతల్లోనే వెళుతున్న వాహనదారులు

నీటి గండాలు.. ఈ రోడ్లకు దండాలు!

- చిన్నపాటి వర్షం కురిస్తే పారుతున్న వాగులు
- గుంతలమయంగా చప్టాలు
- వాగులు ఉధృతంగా ప్రవహిస్తే అయితే రాకపోకలు బంద్
- కందుకూరు నియోజకవర్గ అభివృద్ధిపై శీతకన్ను

కందుకూరు రూరల్: నియోజకవర్గ కేంద్రం కందుకూరు నుంచి చుట్టుగుంట వెళ్లే రోడ్డులో అన్ని వాగులే ఉన్నాయి. ఎర్రవాగు చిన్నపాటి వర్షం కురిస్తేనే పారుతోంది. ఈ వాగుకు కనీసం తూములు కూడా వేయకుండా సిమెంట్ రోడ్డుతోనే సరిపెట్టారు. అందుకే మోస్తరు వర్షం కురిసినా రాకపోకలకు ఇబ్బంది అవుతోంది. అంతే కాకుండా రోడ్డు సిమెంట్ లేచిపోయి పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వాటిలో నీరు చేరడంతో అందులో వాహనాలు పడిపోతూ వాహనదారులు క్షతగాత్రులుగా మారుతున్నారు. అదే విధంగా ఉప్పువాగు కూడా చిన్నపాటి వర్షానికి కూడా పొంగి పొర్లుతోంది. చుట్టూ పొలాల్లోని నీరంతా ఈ వాగులోకి చేరుతోంది. ఈ వాగులో ఉంచి కూడా సిమెంట్ రోడ్డే దిక్కు. గుంతల్లో పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనాలు ఎదురెదురుగా వెళ్లే వీలు లేకుండా పోతోంది. ఇక దివివారిపాలెం అడ్డ రోడ్డు దాటిన తర్వాత పల్లెవాగు, దాని తర్వాత బత్రకుందురు వాగులున్నాయి. ఇవి దాటుకుంటూ చుట్టుగుంట వెళ్లాలి. ఈ రోడ్డులో నిత్యం ఆటోలు, స్కూల్ బస్సులు, లారీలు, ద్విచక్ర వాహనాలతో రద్దీగా మారుతోంది. భారీ వర్షాల కురిసినప్పుడు ఈ నాలుగు వాగులు పారుతుంటాయి. ఎక్కువగా ఎర్రవాగు, ఉప్పువాగుతో పాటు బత్రకుందురు వాగులకు వర్షపు నీరు అధికంగా వచ్చి చేరుతుంది. దీంతో ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఈ రోడ్డులో చుట్టుగుంటతోపాటు గళ్లవారిపాలెం, ముక్కోడివారిపాలెం, కంద్రవారిపాలెం గ్రామాలకు ప్రజలు నిత్యం కందుకూరుకు రాకపోకలు సాగిస్తుంటారు. ఏ చిన్న అవసరం వచ్చినా కందుకూరు పట్టణానికే రావాలి. వాగులు పారుతున్న సమయంలో రాకపోకలు పూర్తిగా బంద్ అవుతుండటంతో ఈ గ్రామాల వారు ఆత్మకూరు మీదుగా ఉలవపాడు హైవేలోకి వెళ్లి సింగరాయకొండ మీదుగా కందుకూరు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అంతే కాకుండా ఈ రోడ్డులో కందుకూరు నుంచి ఆత్మకూరు, మన్నేటికోట, కొల్లూరుపాడు ప్రజలతో పాటు ఉలవపాడు వెళ్లే ప్రయాణికులు ఈ చుట్టుగుంట రోడ్డు షార్ట్‌కట్ అవుతుంది. దీంతో ఎక్కువగా ఉలవపాడు వెళ్లే ప్రయాణికులు ఈ రోడ్డులోనే ప్రయాణిస్తుంటారు. ఎక్కువ సంఖ్యలో వాగులు ఉండటంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. వర్షా కాలంలో తెలియని వాహనదారులు ఉలవపాడు నుంచి నేరుగా కందుకూరు వచ్చేందుకు ఈ రోడ్డులో వచ్చి.. వాగుల వద్ద దాటలేక తిరిగి వెళ్లాల్సి వస్తోంది.


బత్రకుందురు వాగును ఈ రోడ్డు మీద నుంచే దాటాలి

వంతెనలు నిర్మించాలి...

ఈ రోడ్డులో నాలుగు వాగులపై బ్రిడ్జిలు నిర్మిస్తే రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆయా గ్రామల ప్రజలతోపాటు వాహనదారులు కోరుతున్నారు. వాగుల్లో సిమెంట్ రోడ్లు వేసినప్పటికి నీరు ఉధృతంగా ప్రవహించినప్పుడు సిమెంట్ లేచిపోయి గుంటలు పడుతున్నాయి. దీంతో ప్రయాణికులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి బ్రిడ్జి ఏర్పాటు చేయాలని అంతా డిమాండ్ చేస్తున్నారు.

భైరవకోనకు పోటెత్తిన భక్తులు


భైరవకోనలో విశిష్ట అలంకరణలో త్రిముఖదుర్గాదేవి మూల విగ్రహమూర్తి


విశిష్ట అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత తిరుమలనాథ స్వామి మూల విగ్రహమూర్తి

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక ప్రదేశం అయిన భైరవకోనకు నూతన సంవత్సర సందర్భంగా భక్తులు పోటెత్తారు. బుధవారం ప్రకాశం జిల్లాతో పాటు వైఎస్సార్ కడప, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల నుంచి భారీగా తరలివచ్చారు. ఈసందర్భంగా జలపాతంలో స్నానమాచరించిన అనంతరం త్రిముఖ దుర్గాదేవి, భర్గులేశ్వర, కాలభైరవ, నగరేశ్వర ఆలయాల్లో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా దేవస్థాన ఈఓ డి.వంశీకృష్ణారెడ్డి, ముప్పాళ్ల శ్యాంసుందర్‌రాజు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం, వసతి ఏర్పాట్లు చేశారు. జలపాతం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. గుంటిమడుగు వెంకట్రామరాజు పలువురు భక్తులు పాల్గొన్నారు.


భైరవకోనలో పూజల్లో పాల్గొన్న భక్తులు

వల్లూరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు బుధవారం నిర్వహించారు. అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజ, గోత్రనామార్చనలు, మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శనం ఇచ్చారు. జేసీ గోపాలకృష్ణ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యనిర్వహణాధికారి రమేష్, కోయా మోహనరావు, ప్రధాన అర్చకులు నాగేశ్వరరావ్య, ఉప ప్రధాన అర్చకులు ఉమాశంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

కులమతాలు వద్దు.. అంతా భారతీయులం

కొండపి: కులం, మతం, గడప లోపల బయటకి వస్తే భారతీయులం అనే నినాదంతో సీపీఎం బుధవారం కొండపి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటా కరపత్రం పంపిణీ చేశారు. జిల్లా నాయకులు కేజీ మస్తాన్ మాట్లాడుతూ ఒకే దేశంలో ఇన్ని మతాలు పుట్టి పెరిగి విస్తరించి వారసత్వం మరి ఎక్కడ కనిపించదని.. భిన్నత్వంలో ఏకత్వం ఉందన్నారు. మనుషులంతా భారతీయులమని.. హిందూ, ముస్లిం, క్రైస్తవులు ఎవరైనా భరతమాత ముద్దుబిడ్డలే అన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం ప్రగతి బాటలో ముందడుగేద్దాం అని పిలుపునిచ్చారు. రాజ్యాంగం నిర్దేశించిన మార్గాన పురోగమన వైపు నడిపించే బదులు ఆ విలువలు తూట్లు పొడుస్తూ దేశాన్ని తిరోగమనం దిశలో నడిపించే ప్రయత్నాలు ఎక్కువయ్యాయన్నారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ సారథ్యంలోని లౌకిక భారత రాజ్యాంగాన్ని రూపొందించింది కానీ లౌకిక తత్వానికి కొత్త వక్ర భాష్యాలు చెబుతున్నారన్నారు. లౌకిక తత్వం మత విశ్వాసాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని.. వ్యక్తిగత విశ్వాసం ఉండే మతం విషయంలో మెజార్టీ, మైనార్టీ తేడాలను ముందుకు తెచ్చి ప్రజలను సమైక్యతను దెబ్బతీసి విద్వేషాలను రాజేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగ రూపశిల్పి బాబాసాహెబ్ అంబేడ్కర్‌ను సైతం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పార్లమెంటు సాక్షిగా అమిత్ షా అవమానపరిచే స్థాయికి దిగజారారన్నారు. ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేకికి హోంశాఖ మంత్రిగా కొనసాగి అర్హత లేదని.. అతను దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి తప్పుకోవాలని ప్రజల ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో గడ్డం వందనం, ముప్పరాజు, చిన్న బ్రహ్మయ్య, ఏసుపోగు రూబెన్, రమణయ్య, జయరామ రెడ్డి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు